

సదస్సులో మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్

# ఓటర్లు ప్రలోభాలకు లొంగొద్దు

## అవగాహన సదస్సులో ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్

శాయంపేట, నవంబర్ 2 : ఎవరి ప్రలోభాలకూ లొంగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ సూచించారు. మండలంలోని పెద్దకోడెపాకలో గురువారం రాత్రి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వాటికి ఆశ పడకుండా స్వతహాగా ఓటును వినియోగించుకోవాలన్నారు. గొడవలకు పోవద్దని, కేసులైతే కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా తప్పు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరూ ఆవేశాలకు పోకుండా ప్రశాంత ఎన్నికలకు సహకరించాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా టోల్ ఫ్రీ నంబర్ 1950కు ఫోన్ చేయాలని పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ సూచించారు. ఎవరు కాల్ చేసినా వారి వివరాలు బయటకు రావని చెప్పారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. కేంద్ర బలగాలను రంగంలోకి దింపామని, ఎలాంటి ఘటనలనైనా ఎదుర్కొంటామన్నారు. కార్యక్రమంలో సీఐ మల్లేశ్, ఎస్సై దేవేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సిద్ధు

# గండ్ర గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

కృష్ణకాలనీ, అక్టోబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపుకోసం 1వ వార్డు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని జిల్లా నాయకుడు సెగ్గం సిద్ధు పిలుపునిచ్చారు. గురువారం 1వ వార్డు గడ్డిగానిపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమణన్న గెలుపు కోసం గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరుగుతూ వివరించాలన్నారు. అలాగే సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో వల్ల కలిగే లాభాలను వివరిస్తూ, ఓటును అభ్యర్థించాలన్నారు. ఎమ్మెల్యే గండ్ర హయాంలో భూపాలపల్లిలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఓటరుకూ వివరించాలని సూచించారు సమావేశంలో అబ్జల్, బెడ్డల పోశయ్య, రామయల్లు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

# బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

శాయంపేట, నవంబర్ 2 : ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అత్తమ్మ రోండ్ల విజయమ్మ ఇటీవల మృతి చెందగా, గురువారం హైదరాబాద్‌లో ఆమె దశదినకర్మను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకుడు వంగాల నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్కాృరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఎంపీటీసీలు మేకల శ్రీనివాస్, వావిలాల వేణుగోపాల్, రవి, దైనంపల్లి సుమన్, మామిడి అశోక్, బూర పైడి, భాస్కర్, సుమన్, శ్రావణ్, కిష్టయ్య, మచ్చయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికల జోరు

- అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి భారీగా వలసలు
- ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర



బీఆర్ఎస్‌లో చేరిన కమలాపూర్ నాయకులతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, నవంబర్ 2 : భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్‌లో చేరికల జోరు కొనసాగుతున్నది. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై ఆయా మండలాల్లోని కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు ప్రతిరోజూ వేలాదిమంది స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. గురువారం శాయంపేట మండలంలోని మైలారం గ్రామానికి చెందిన యాదవులు, ముదిరాజ్, ఎస్సీ కులాలకు చెందిన వారితో పాటు, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 150 మంది నాయకులు, కార్యకర్తలు, అలాగే భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ భూక్యా వెంకట్రాజం తన 100 మంది అనుచరులతో జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని కులాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. సీఎం కేసీఆర్ అన్ని కులాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో వందశాతం సబ్సిడీతో ఎస్సీలకు దళిత బంధు కింద రూ. 10లక్షలు, యాదవులకు మేకలు, గొర్లు, ముదిరాజ్‌లకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ, రజక, నాయీ బ్రాహ్మణులకు ప్రతి నెలా 200 యూనిట్ల ఉచిత కరెంట్, బీసీ బంధు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో కుల సంఘాలన్నింటికీ ఆత్మగౌరవ భవనాలకు భూమి కేటాయించి, నిధులు కూడా మంజూరు చేశామన్నారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో అగ్రవర్ణాల్లోని నిరుపేద కుటుంబాల విద్యార్థులకు గురుకుల పాఠశాలు ఏర్పాటు చేస్తానని చెప్పడం అభినందనీయమన్నారు. పార్టీలో చేరిన నాయకులు బీఆర్ఎస్ గెలుపు కోసం నెలరోజులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, శాయంపేట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పార్టీలో చేరిన నాయకులు తిరుపతి, రాజ్ కుమార్, బొంతల రాజ్ కుమార్, చిన్న రాజ్ కుమార్, సాయి కుమార్, నాగరాజు, అశోక్, పవన్, నాగులు, శివ, ఐలయ్య, శంకర్, పెండెల పవన్, నవీన్, బన్ని, కొమురయ్య, సాంబయ్య, పెండెల చిన్న సాంబయ్య, రవీందర్, శ్రీనివాస్, చిన్న రవీందర్, తిరుపతి, సర్వేశం, బాలకృష్ణ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల : ఎంపేడులో నేతల ప్రచారం



గణపురం : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మొగుళ్లపల్లిలో

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షం

- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు
- మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్ల అభ్యర్థన

టేకుమట్ల : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మళ్లీ గెలిపించుకుంటేనే మరింత అభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవి అన్నారు. గురువారం మండలంలోని ఎంపేడులో నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, సర్పంచ్ కొలపాక రాజయ్య, ఎంపీటీసీ సంగి రవి, వెంకటేశ్వర్‌రెడ్డి, పెరుమాండ్ల మొగిలి, లచ్చిరెడ్డి, గందం సారయ్య, తిరుపతి, బందెల నరేశ్, రెడ్డిరాజుల రాజు, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

### గణపురంలో..

గణపురం : భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, నగరంపల్లిలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఇడబోయిన సంతోష్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో చెల్పూరు సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, గణపురం సర్పంచ్ నారగాని దేవేందర్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, గుర్రం తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ యార సుజాతా సంజీవరెడ్డి, మండలాధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, జడ్పీటీసీ జోరుక సదయ్య, సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో భూపాలపల్లి అభ్యర్థి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బత్తిని శ్రీహరి, మోటె ధర్మారావు, బాపురావు, రవి, జగ్గారావు, వెంకటేశ్, రామస్వామి, రాజు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# కాట్రపల్లిలో మద్యం పట్టివేత

శాయంపేట, నవంబర్ 2 : మండలంలోని కాట్రపల్లి బెల్ట్‌షాపులో అక్రమంగా మద్యం అమ్ముతుండగా టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్లు ఎస్సై దేవేందర్ గురువారం తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెల్ట్‌షాపులు నిర్వహించకూడదని హెచ్చరించినప్పటికీ గ్రామానికి చెందిన మిర్యాల నరేశ్ మద్యాన్ని విక్రయిస్తుండగా పట్టుకుని ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అతని నుంచి రూ. 30 వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే 60 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. మద్యం అమ్ముతూ పట్టుబడిన నరేశ్‌ను బైండోవర్ చేశామని, మళ్లీ విక్రయిస్తూ పట్టుబడటంతో శాయంపేట ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామన్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలను నిలిపివేయాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

మంథని, నవంబర్ 2 : ఈ నెల 7న జరుగనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధూకర్ కోరారు. మంథని-గోదావరిఖని ప్రధాన రహదారిలోని భారత్ పెట్రోల్ పంపు సమీపంలో జరుగుతున్న సభ ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులకు సభ స్థలంలో చేపట్టాల్సిన పనులను వివరించారు. ఆయన వెంట సీఐ సతీశ్, ఎస్ఐ కిరణ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో గండ్ర గౌతమ్‌రెడ్డి

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

టేకుమట్ల, నవంబర్ 2 : మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దుస్సా రవి, యూత్ అధ్యక్షుడు తాళ్లపెల్లి మహేందర్‌తో సహా 25 మంది కార్యకర్తలు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతమ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆవహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరామన్నారు. పార్టీలో చేరిన వారిలో కొండయ్య, పంజాల సారయ్య, రాజయ్య, దామెర సదాకర్, సంతోష్, దుస్సా కల్యాణ్, నరేందర్, గంపల పవన్, శేఖర్, బొజ్జపల్లి మణిదీప్, శంకర్, అనిల్, లడ్డు, చిట్యాల వెంకటేశ్, దారా శంకర్, శేషు, రత్నాకర్, కట్ల రమేశ్, మిట్టపల్లి సమ్మయ్య తదితరులున్నారు. కార్యక్రమంలో మండల అద్యక్షుడు రవి, ఎంపీపీ మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కూర సురేందర్‌రెడ్డి, మిట్టపల్లి వనమ్మా చంద్రయ్య, ఒరగంటి సదాకర్, ఎంపీటీసీ సంగి రవి తదితరులు పాల్గొన్నారు.